గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేత

సదాశివపేట, అక్టోబర్ 4 : మహాలక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలారెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అర్హులైన ప్రతి ఒక్కరికీ గ్యాస్ సబ్సిడీ అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

ఇబ్బందులు తీర్చేందుకే కొనుగోలు కేంద్రాలు

మనూరు, అక్టోబర్ 4 : రైతులు పండించిన పంటలు అమ్ముకునేందుకు ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో స్థానికంగానే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం మనూరు మండల కేంద్రంలోని వ్యవసాయ గోదాంలో సోయ కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. తూకం విషయంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా, ఏ రోజు తేదీల్లో ఉన్న సోయాలను ఆతేదీల్లో కొనుగోలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ ఏడీఏ నూతన్ కుమార్, ఏవో మహేశ్ చౌహన్, ఏఈవో సంగమేశ్వర్, మార్క్ ఫెడ్ అధికారిని స్వప్న, నాయకులు డిగంబర్‌రెడ్డి, సిద్దారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మారుతి పాల్గొన్నారు.

మనూరులో సోయల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేఎమ్మెల్యే

డిజిటల్ కార్డుల సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

జహీరాబాద్, అక్టోబర్ 4: జహీరాబాద్ నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా చేపడుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా రెవెన్యూ విభాగం అదనపు కలెక్టర్ మాధురీ అదేశించారు. శుక్రవారం జహీరాబాద్ మున్సిపలిటీ పరిధిలోని శాంతి నగర్ 10వ వార్డులో ఫ్యామిలీ డేటా బేస్ అధారంగా సంబంధిత అధికారులు చేపట్టిన డిజిటల్ కార్డు సర్వేను ఆమె పరిశీలించారు. నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని గౌసాబాద్ గ్రామంలో చేపట్టిన డిజిటల్ సర్వేను జహీరాబాద్ నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్ రవీందర్‌రెడ్డి పరిశీలించి, అధికారులకు పలు సూచనలు అందజేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో మహేశ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మాధురి

త్వరలో డిజిటల్ కార్డులు

అందోల్, అక్టోబర్ 4: ఇకపై ప్రభుత్వ పథకాలన్ని డిజిటల్ కార్డుల ద్వారానే అందుతాయని త్వరలో లబ్ధిదారులకు ప్రభుత్వం డిజిటల్ కార్డులను అందజేయనున్నదని ఆర్డీవో పాండు అన్నారు. శుక్రవారం 17వార్డులో కౌన్సిలర్ సత్యనారాయణతో కలిసి మెప్మా పీడీ గీత, కమిషనర్ తిరుపతి సర్వేనిర్వహించారు. మున్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

జహీరాబాద్, అక్టోబర్ 4 : కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు, సీఐఈ యూనియన్ అధ్యక్షుడు బీరం మల్లేశం అన్నారు. శుక్రవారం జహీరాబాద్ మండలం బూచినెల్లి గ్రామ శివారులోని అటోమోటివ్ ఇండియా పరిశ్రమలో ఈ నెల 5న జరిగే కార్మిక సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు మెరుగైన వేతనం ఒప్పదం, కార్మికుల పర్మనెంట్‌తో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ నెల 5న జరిగే కార్మిక సంఘం ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కార్మికులను కోరారు. సీఐఈ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సందీప్‌రెడ్డి, సీఐటీయూ క్లస్టర్ కన్వీనర్ మహిపాల్, నాయకులు రాజిరెడ్డి, నర్సయ్య, వంశీ, నారాయణ, రాజాపాషా పాల్గొన్నారు.

పరిశ్రమలో సీఐటీయూ గేట్ మీటింగ్ సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బీరం మల్లేశం

దివ్యాంగులకు న్యూట్రీషన్ ఫుడ్, బట్టలు అందజేత

నిజాంపేట్,అక్టోబర్ 4 : జీవోదయ స్కూల్ సెంటర్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు న్యూట్రీషన్ ఫుడ్, బట్టలు అందజేశారు. సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండల కేంద్రంలో శుక్రవారం ఆర్నాల్డ్ అనాథ ఆశ్రమంలో జీవోదయ స్కూల్ సెంటర్ వారు 55 మంది దివ్యాంగులకు న్యూట్రీషన్ ఫుడ్, బట్టలు అంజేశారు. ఆర్నాల్డ్ ఆశ్రమ ప్రిన్సిపాల్ ఆల్విన్, ఆ సంస్థ సంగారెడ్డి జిల్లా అనిమేటర్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

మున్సిపల్ చైర్‌పర్సన్ రోజా బాల్‌రెడ్డి

బొల్లారం, అక్టోబర్ 4 : ప్రణాళికా బద్ధంగా వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ రోజా బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో సీసీ రోడ్లు, 22 వార్డులో బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులను చైర్‌పర్సన్ రోజాబాల్‌రెడ్డి పరిశీలించారు. కౌన్సిలర్లు సాయికిరణ్‌రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, కో- ఆప్షన్ సభ్యులు రంగా రెడ్డి, ఏఈ కిష్టయ్య, నాయకులు రజిత, శేషా రెడ్డి, స్థానికులు ఉన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ రోజాబాల్‌రెడ్డి

బతుకమ్మ సంబురాలు

శుక్రవారం సంగారెడ్డిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినీలు - సంగారెడ్డి ఫొటోగ్రాఫర్, నమస్తే తెలంగాణ

వైద్య శిబిరం విజయవంతం

జిన్నారం, అక్టోబర్ 4 : ఖాజీపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జీఎంఆర్ కాలనీలో ఆర్‌కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్‌వీఎం దవాఖాన వైద్యులు శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కాలనీకి చెందిన 400 మంది శిబిరంలో పాల్గొని వైద్య సేవలు వినియోగించుకున్నారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు కంటి, రక్త పరీక్షలు నిర్వహించారు. 45 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. త్వరలోనే వీరికి అపరేషన్లు నిర్వహిస్తామని వైద్యులు తెలిపారు. ఫౌండేషన్ చైర్మన్ రమాకాంత్ పాల్గొన్నారు.

సీఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్

సంగారెడ్డి కలెక్టరేట్, సెప్టెంబర్ 4 : స్పోర్ట్స్ అథారిటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించిన సీఎం కప్ 2024 టార్చ్ ర్యాలీ వికారాబాద్ మీదుగా జిల్లాకు చేరుకున్నది. ఈ మేరకు జిల్లాకు చేరుకున్న టార్చ్ ర్యాలీని శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు. అంతకు ముందు జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ ర్యాలీకి టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్‌రెడ్డితో కలిసి పెద్దాపూర్ వద్ద కలెక్టర్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే సీఎం కప్‌కు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం ర్యాలీ నిర్వహించామన్నారు. యువజన క్రీడల శాఖ అధికారి ఖాసీం బేగ్, రంగారెడ్డి జిల్లా యువజన క్రీడా అధికారి వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో పరమేశ్, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు జావేద్ అలీ, నాయకులు వెంకట్‌రెడ్డి, విజయ్ కుమార్, యువజన సంఘాల అధ్యక్షుడు కూన వేణు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సీఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డికి చేరుకున్న సీఎం కప్ ర్యాలీ

సంగారెడ్డి, అక్టోబర్ 4 : సీఎం కప్ 2024 టార్చ్ ర్యాలీ హైదరాబాద్ నుంచి వికారాబాద్ మీదుగా సంగారెడ్డికి చేరుకునందున కలెక్టర్ వల్లూరి క్రాంతి, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఏవో రమేశ్, టీఎన్జీవోస్ నాయకులు వెంకట్‌రెడ్డి, విజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా క్రీడల అధికారి వెంకటేశ్వర్లు, సీఐ మధు పాల్గొన్నారు.

సర్వే పరిశీలన

సదాశివపేట, అక్టోబర్ 4 : పట్టణంలోని 26వ వార్డులో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవారం పరిశీలించారు. మున్సిపల్ పరిధిలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన 26వ వార్డులో అధికారులు ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే చేస్తున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రికార్డులను పరిశీలించి, అధికారులకు సలహాలు సూచనలు చేశారు. మున్సిపల్ కమిషనర్ ఉమ, తహసీల్దార్ సరస్వతి, మున్సిపల్ మేనేజర్ ఉమేందర్‌సింగ్, మున్సిపల్ ఇంజినీర్ రాజేశ్‌కుమార్ పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్

తాత్కాలిక పద్ధతిలో దరఖాస్తుల ఆహ్వానం

జిన్నారం, అక్టోబర్ 4 : సంగారెడ్డి జిల్లా పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులుగా 2024-25 విద్యా సంవత్సరంలో తాత్కాలిక పద్ధతిలో పని చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిన్నారం గిరిజన విద్యాలయ ప్రిన్సిపాల్ వెంకటనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిన్నారం, నారాయణఖేడ్, కంగ్టి, జహీరాబాద్, మనూర్ మండలం కరస్‌గుత్తి, సిర్గాపూర్ గిరిజన విద్యాలయాల్లో 28 పోస్టులు ఉన్నాయని, పని చేసేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తులను జిన్నారం గిరిజన విద్యాలయంలో అందజేయాలని తెలిపారు. వివరాలకు 9490957326 నంబర్‌కు సంప్రదించాలన్నారు.

దివ్యాంగుడికి చేయూత

గుమ్మడిదల, అక్టోబర్ 4 : దివ్యాంగుడికి ఎమ్మెల్యే అండగా నిలిచారు. సొంత డబ్బులతో ఆటోను కానుకగా ఇచ్చారు. మండలంలోని దోమడుగు గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ వెన్నుముకకు గాయం కావడంతో ఉపాధిలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి రూ.3 లక్షలు వెచ్చించి ఆటో కొని ఇచ్చారు. శుక్రవారం క్యాంపు కార్యాయలంలో అందజేశారు. మాజీ జడ్పీవైస్‌చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, షకీల్ ఉన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత

గుమ్మడిదల, అక్టోబర్ 4 : పదో తరగతి విద్యార్థులకు ఎన్ఎస్‌కే విద్యా సంస్థల చైర్మన్ పరీక్ష సామగ్రిని అందజేశారు. శుక్రవారం మండలంలోని అనంతరం జడ్పీపాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎన్ఎస్‌కే విద్యాసంస్థల చైర్మన్ థామస్ ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. గతేడాది 'పది'లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ప్రొత్సహించడానికి నగదు అందజేశారు.

ఐఐటీ హెచ్‌లో హాఫ్‌మారథాన్

కంది, అక్టోబర్ 4 : సంగారెడ్డి జిల్లా కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో రన్నర్స్ క్లబ్ ఒకటో ఎడిషన్ ఆఫ్ హాఫ్ మారథాన్‌ను నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం ఐఐటీహెచ్ నుంచి ప్రకటన విడుదల చేశారు. వివిధ రాష్ట్రాలు, నగరాల నుంచి ఫిట్‌నెస్ ఉత్సాహులు, రన్నర్లు, ఐఐటీహెచ్ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, సిబ్బంది పాల్గొనేలా అవకాశం కల్పిస్తున్నారు. ఐఐటీహెచ్‌లోని 600 ఎకరాల క్యాంపస్‌లో డిసెంబర్ 1న ఉదయం 5 గంటలకు మారథాన్ ప్రారంభం కానున్నది. మారథాన్‌లో పాల్గొనే వారు ఈ నెల 31లోపు www.iithydrunnersclub.com వెబ్‌సైట్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

ఓపెన్ స్కూల్ పరీక్షలను పరిశీలించిన డీఈవో

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 4 : జిల్లాలోని ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు శుక్రవారం రెండో రోజు ప్రశాంతంగా జరిగాయి. రెండో రోజు పరీక్షలో భాగంగా ఉదయం జరిగిన ఇంటర్మీడియెట్ ఆంగ్లం పరీక్షకు మొత్తం 146 మంది అభ్యాసకులకు 112 మంది హాజరయ్యారు. 34 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. దీంతో 77 హాజరు శాతం నమోదైంది. ఎస్ఎస్సీ ఆంగ్లం పరీక్షకు 113 మంది అభ్యాసకులకు 80 మంది హాజరు కాగా, 33 మంది అభ్యాసకులు హాజరయ్యారు. 71 శాతం హాజరు నమోదైంది మధ్యాహ్నం జరిగిన ఎస్ఎస్సీ ఐసీహెచ్ పరీక్షకు 15 మంది అభ్యాసకులు హాజరు కావాల్సి ఉండగా, 11 మంది హాజరయ్యారు. నలుగురు గైర్హాజరయ్యారు. సంగారెడ్డిలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాల పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు సందర్శించారు. పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.

బదిలీపై వెళ్లిన అధికారులకు సన్మానం

మునిపల్లి,అక్టోబర్ 4 : మునిపల్లి మండలం నుంచి బదిలీపై వెళ్లిన వ్యవసాయ అధికారులకు మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు శుక్రవారం మండల పరిధిలోని బుధేరా చౌరస్తాలోని ఎన్ గార్డెన్‌ల్లో ఘనంగా సన్మానం చేసి మోమెంటో అందజేశారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఏవో శివకుమార్ మాట్లాడుతూ మండలంలోని ఫర్టిలైజర్ దుకాణదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేసి రైతుల ఎదుగుదలకు అండగ ఉండాలన్నారు. రాయికోడ్ ఏడీఏ సత్యనారాయణ, ఏఈవోలు, డీలర్లు ఉన్నారు.

పొల్ట్రీ ఫాం స్థలంపై ట్రైనీ కలెక్టర్ విచారణ

అందోల్, అక్టోబర్ 4: మండల పరిధిలోని అల్లాయిపేట్ శివారుల్లో ఏర్పాటు చేసిన పౌల్ట్రీ ఫామ్ స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్, ఆర్డీవో పాండు, ఇన్‌చార్జి తహసీల్దార్ సాగర్ మధుకర్‌రెడ్డి పరిశీలించారు. స్థలాన్ని పూర్తిగా సర్వేచేసి హద్దులు పాతు తామని అప్పుడు ఫౌల్ట్రీ నిర్వాహకులు చెరువు స్థలం కబ్జాచేసినట్లు రుజువైతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇరిగేషన్ ఈఈ మజార్‌హుస్సేన్, ఎంపీవో అశోక్ తదితరులు ఉన్నారు.

'రామ్‌రావ్' గొప్ప ఆధ్యాత్మిక వేత్త

ఎంపీ సురేశ్ కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి

బోగ్ బండార్‌లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

నారాయణఖేడ్, అక్టోబర్ 4 : రామ్‌రావ్ మహారాజ్ ఒక గొప్ప ఆధ్యాత్మిక వేత్త, ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని జహీరాబాద్ ఎంపీ సురేశ్ కుమార్ శెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహించిన బోగ్ బండర్ కార్యక్రమంలో ముఖ్య అథితులుగా హా జరయ్యారు. అంతకుముందు భవానీ మాత, సంత్ సేవాలాల్ మహారాజ్ జెండాను ఆవిష్కరించారు. బోగ్ బండార్ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్, నాయకులు రాకేశ్ శెట్కార్, రమేశ్ చౌహన్, విశ్వనాథ్, రవీందర్ నాయక్, సుభాశ్, ప్రేమ్ సింగ్, నెహ్రూ, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

దౌర్జన్యాలు చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

జిన్నారం/గుమ్మడిదల, అక్టోబర్ 4 : జిల్లా కలెక్టర్ నుంచి ప్రభుత్వ గర్తింపు పొందిన అక్రిడేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులకు మా త్రమే అధికారిక సమాచారాలు అందించాలని, మీడియా పేరుతో ఆక్రత్యాలకు పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పటాన్‌చెరు నియోజకవర్గ జర్నలిస్టులు అధికారులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం జిన్నారం మండలంలోని తహసీల్దార్ భిక్షపతికి, సీఐ సుధీర్‌కుమార్, గుమ్మడిదల మండలంలోని తహసీల్దార్, ఎస్ఐలను కలిసి జర్నలిస్టులకు వృత్తిపరంగా ఎదురవుతున్న సమస్యలను విన్నవించి, సహకరించాలని అధికారులను కోరారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 4 : డీఎస్సీ 2024లో మెరిట్ సాధించిన అభ్యర్థులకు సంబంధించి 1:3లో ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థుల ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన స్థానిక సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో శుక్రవారం మూడో రోజు ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా డీఈవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్ అభ్యర్థులు 1:3 జాబితాను www.deosangareddy.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. అభ్యర్థులు పరిశీలనకు ఈ నెల 5న సాయంత్రం 5 లోగా సెయింట్ ఆంథోనీస్‌లో ఒరిజినల్ ధ్రువత్రాలతో హాజరు కావాలని సూచించారు.

ప్రభుత్వ భూమి ఆక్రమించి ప్రహరీ నిర్మాణం

జిన్నారం, అక్టోబర్ 4 : గడ్డపోతారం పారిశ్రామికవాడలోని ఓ పరిశ్రమ ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్రహరీ నిర్మాణం చేపట్టడంపై గ్రామస్తుల నుంచి ఫిర్యాదులు రావడంతో సదరు పరిశ్రమకు వారం రోజుల క్రితం నోటీసులు ఇచ్చినట్లు ఈవో వెంకట్ శుక్రవారం తెలిపారు. తమ దగ్గర అన్ని పత్రాలు ఉన్నాయని చెప్పిన పరిశ్రమ ఇంత వరకు ఎలాంటి పత్రాలు సమర్పించలేదని చెప్పారు. ఇదే విషయమై రెవెన్యూ అధికారులకు, ఫారెస్ట్ అధికారులకు రాత పూర్వకంగా తెలిపినట్లు ఈవో చెప్పారు.

ఉచిత న్యాయ సలహాలకు టోల్‌ఫ్రీ నెంబర్

సంగారెడ్డి, అక్టోబర్ 4 : దేశంలో ఎవరికైనా ఉచిత న్యాయ సహాయం కావాలని అనుకుంటే టోల్ ఫ్రీ నంబర్15100కు డయల్ చేయాలని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి న్యూడిల్లీ నుంచి జాతీయ న్యాయ సేవాధికార సంస్థ సమన్యాయం అందరికీ అందించాలనే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా ఉచిత న్యాయ సహాయానికి ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు. ఉచిత న్యాయ సహాయం పొందాలనుకునే వారు ఫిర్యాదులు చేయాలన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించాలి

జహీరాబాద్, అక్టోబర్ 4: ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించేలా ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఉమ్మడి జిల్లా ఆర్టీసీ ఆర్ఎం మధులత అన్నారు. శుక్రవారం జహీరాబాద్ ఆర్టీసీ డిపోను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా డిపోలో పలు రికార్డులను, గ్యారేజీలను తనిఖీ చేశారు. ఆనంతరం వీధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన డిపోకు చెందిన ఉత్తమ కండక్టర్లు, డ్రైవర్లను ఆమె సన్మానించారు. జహీరాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ జాకీర్‌హుస్సేన్, అసిస్టెంట్ ఇంజినీర్ తిరుమలేశ్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

డిపో అవరణలో మొక్కలను నాటి నీరు పోస్తున్న ఉమ్మడి మెదక్ జిల్లా ఆర్టీసీ ఆర్ఎం మధులత

భూమికి భూమి ఇవ్వాలి

రైతులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో రాజు

హత్నూర, అక్టోబర్ 4 : ట్రిబుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు భూమికి భూమి ఇస్తేనే తమ భూములు ఇస్తామని రైతులు డిమాండ్ చేశారు. శుక్రవారం హత్నూర రైతువేదికలో ట్రిబుల్ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులతో ఆర్డీవో రాజు సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ట్రిబుల్ఆర్‌లో భూములు కోల్పోతున్న దేవులపల్లి గ్రామ రైతులు అధికారులతో మాట్లాడుతూ ఇప్పటికే తమ గ్రామంలో పెద్ద ఎత్తున కాళేశ్వరం కాల్వ నిర్మాణంలో భూములు కోల్పోయామని ఇక ట్రిబుల్ఆర్‌లో మిగిలి వున్న భూములు పోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకు పోయి తగున్యాయం చేస్తామని ఆర్డీవో రాజు రైతులకు సూచించారు. తహసీల్దార్ ఫర్జీన్ షేక్, డిప్యూటీ తహసీల్దార్ దావూద్, ఆర్ఐ శ్రీనివాస్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే ఆదరణ

ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం

సంగారెడ్డి కలెక్టరేట్/సంగారెడ్డి, అక్టోబర్ 4: ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పని చేస్తే ఆధారణ పెరుగుతుందని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ కుమార్ పదవీ విరమణ సందర్భంగా ఆ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సంగారెడ్డిలోని ఓ ఫంక్షన్ హాలులో విద్యా సదస్సు, ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కోదండరాం హాజరై మాట్లాడారు. అనంతరం అశోక్ కుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ, డీఈవో వెంకటేశ్వర్లు, టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, అదనపు ప్రధాన కార్యదర్శి రవీందర్, వక్తలు నర్సింహారెడ్డి, వేణుగోపాల్, శ్రీనివాస్, ఎల్లయ్య, తిరుపతి, నాయకులు అనుముల రాంచందర్, సంజీవయ్య, లక్ష్మయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతలు చేపట్టినప్పుడే పదవీ విరమణ సాధారణమైన అంశమని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా వీడ్కోలు పలికి సన్మానించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కోదండరాం

ప్రజలందరూ సల్లంగా ఉండాలి

సదాశివపేట, అక్టోబర్ 4 : అమ్మవారి కృపతో ప్రజలందరూ సల్లంగా ఉండాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆకాంక్షించారు. శుక్రవారం దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను సన్మానించారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు అంజయ్య, కౌన్సిలర్లు విద్యాసాగర్‌రెడ్డి, ఆకుల శివకుమార్, ఇంద్రమోహన్‌గౌడ్, చౌదరి ప్రకాశ్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వీరేశం, బీఆర్ఎస్‌నేత శివరాజ్ పాటిల్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

డ్రగ్స్‌కు బానిస కావొద్దు

జహీరాబాద్, అక్టోబర్ 4 : నేటి యువత డ్రగ్స్‌కు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని టీఎస్ఎన్ఏబీ ఇన్‌చార్జి డీఎస్పీ యశ్వన్ కుమార్ అన్నారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని మాస్టర్ మైండ్ కళాశాలలో ఏర్పాటు చేసిన టీఎస్ఎన్ఏబీ హైదరాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. సమావేశంలో జహీరాబాద్ పట్టణ ఎస్సై కాశీనాథ్, కళాశాల అధ్యాపకులు, పోలీసుల సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయిస్తున్న ఇన్‌చార్జి డీఎస్పీ యశ్వన్ కుమార్

ఆర్టీసీ బస్సు, కారు ఢీకొని మహిళ మృతి

కల్హేర్ /నిజాంపేట్,అక్టోబర్ 4: ఆర్టీసీ